Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 327
పేజీలు : 4
బుధవారం 01.07.2026


GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# రైతు భరోసా

## రూ.2,482 కోట్లు విడుదల





- తొలివిడతలో 41.37 లక్షల మంది రైతులకు సాయం
- వరి తగ్గించి మెట్టపంటలు వేసుకోండి
- రైతులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్? బ్యూరో :** ఎల్?నినో ప్రభావం వల్ల ఈసారి తక్కువ వర్షాలు పడతాయని, రైతులు వరి సాగు తగ్గించి మెట్ట పంటలు వేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి పంటల పెట్టుబడి కోసం మొదటి విడతలో 41.37 లక్షల మంది రైతులకు రూ.2,482 కోట్లు రైతు భరోసా నిధులను శిల్పకళావేదికవద్ద సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం ప్రసంగించారు. వ్యవసాయం అంటే దండగ కాదు పండగ అనుకునేలా చేస్తున్నామని తెలిపారు. 30 నెలలుగా రైతుసంక్షేమం కోసం కృషిచేస్తున్నామని వివరించారు. సాగు పనులు మొదలయ్యే నాటికే రైతుభరోసా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్?పై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

### సాగుకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ హక్కు

25 లక్షల మంది రైతులకు రూ.2లక్షలలోపు రుణాలన్నీ మాఫీ చేశామన్న సీఎం రుణమాఫీ కింద ఆర్నేళ్లలోనే రైతుల ఖాతాల్లో రూ.22,600 కోట్లు వేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదంటూ దుష్ప్రచారం చేశారని, సాగుకు ఉచిత కరెంట్ అనేది కాంగ్రెస్ పేటెంట్ హక్కుగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఉచిత కరెంట్?ను 2004లోనే వైఎస్?ఆర్? మొదలు పెట్టారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్? కోసం రూ.36 వేల కోట్లు చెల్లించామని తెలిపారు. వ్యవసాయ పనిముట్ల కోసం ఏటా వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రైతుబీమా కోసం ఏటా రూ.3,500 కోట్లు చెల్లించామని చెప్పారు. వేలకోట్ల కమీషన్ల కోసం హడావుడిగా ఒక్క కాళేశ్వరం కట్టారని కేసీఆర్?పై రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

### రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారు

ఉమ్మడి రాష్ట్రాన్ని 19 మంది ముఖ్యమంత్రులు పాలించారని, వారు చేసిన అప్పు రూ.60 వేల కోట్లు మాత్రమేనని తెలంగాణ వచ్చాక కేసీఆర్ చేసిన అప్పు రూ.8.11 లక్షల కోట్లకు చేరిందన్నారు. అన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలో మునిగిన రాష్ట్రాన్ని తనకు అప్పగించారన్నారు. ఎన్నికల ముందు రూ.6లక్షల కోట్లు అప్పు ఉందని తాము భావించామని, పదవి చేపట్టి లెక్కలు తీస్తే గుట్టల కొద్ది అప్పులు బయటపడ్డాయన్నారు. 2023లో సీఎస్ వంటి ఐఏఎస్‌లకే 1న జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్నేళ్లుగా జీతాలు వాయిదాల పద్ధతిలో వస్తున్నాయని అధికారులు తనకు చెప్పారన్నారు.

### మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది

రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరం అయిందని ఎద్దేవా చేశారు. బోరుకింద పంట పండితే కూడా కాళేశ్వరం మహిమ అని మోసచేశారని మండిపడ్డారు. కూలిన కాళేశ్వరం నుంచి మూడేళ్లుగా చుక్క నీరు కూడా తీసుకోలేదన్నారు. కాళేశ్వరం కూలినా ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్?గా నిలిచిందన్నారు. ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారన్నారు. ఒక్కసారైనా రైతురుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? పేదలకు డబుల్ బెడ్?రూం ఇళ్లు

మిగతా 3లో..




2లో..

**రాయలసీమలో బంగారు గనులు**

4లో..

**4.35 కోట్లు దాటేసిన తెలంగాణ జనాభా!**

4లో..

**సీఎస్ బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజు**

4లో..

**సాదాబైనామా భూముల సమస్యకు చెక్**

4లో..

**సర్ ప్రక్రియ, ఈసీ పాత్రపై విపక్షాల అభ్యంతరం**









## సిపిఎం వనపర్తి జిల్లా శిక్షణ తరగతులు

- ముఖ్యఅతిథిగా హాజరైన జాన్ వెస్లీ

**టీ మీడియా, జూన్ 30, పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఎం పార్టీని గ్రామస్థాయిలో పటిష్టంగా చేసేందుకు సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆసుపత్రులను సందర్శించి వాటిలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వంపేద ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్ డి బాల్ రెడ్డి మండ్ల రాజు జి ఎస్ గోపి జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎన్ రమేష్ మేకల ఆంజనేయులు ఎస్ రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బోధన రుసుములకు ప్రతి నెలా రూ.250 కోట్లు

- **నేరుగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ**

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్? బ్యూరో :**

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ దివ్యాంగ విద్యార్థుల ట్యూషన్? ఫీజును ప్రభుత్వం నెలనెల రూ.250 కోట్లు సంక్షేమ శాఖలకు విడుదల చేయనుంది. ఈ శాఖల వారు విద్యార్థుల వ్యక్తిగత ఖాతాల్లోకి నేరుగా ట్యూషన్ ఫీజులను మొత్తాన్ని జమ చేయనున్నారు. కొత్త నిబంధనలకు అనుగుణంగా 2026–27 విద్యా సంవత్సరానికి నిర్దేశించిన షెడ్యూల్? ప్రకారం ఈ నిధులు అందుబాటులో ఉంటాయి. అయితే కొంతకాలంగా ట్యూషన్? ఫీజుల విషయంలో గందరగోళం నెలకొంది. వాటికి చెక్? పెడుతూ ప్రభుత్వం జీవో 9ను జారీ? చేసింది. అలాగే కొన్ని నిబంధనలను కూడా పెట్టింది. ప్రస్తుతం వాటికి అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.



**ఇకపై ప్రతి నెల డబ్బుల జమ**

జూన్? నెలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ.250 కోట్లను జమ చేయగా ఇకపై ప్రతినెల ఇదే విధంగా చెల్లింపులు కొనసాగుతాయని సంక్షేమ శాఖలకు ప్రభుత్వం తెలియజేసింది. ఈ నిధులను మొదట ఏప్రిల్? 1 నుంచి జులై 31 మధ్య అందిన దరఖాస్తులకు ఆగస్టు 15న విద్యార్థుల ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇటీవల ఎస్సీ సంక్షేమ శాఖతో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని ప్రకటించారు.

**విద్యార్థులకు మార్గదర్శకాలు, నిబంధనలు**

2026–27 విద్యా సంవత్సరానికి ఫ్రెషర్?, రెన్యువల్? విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల కోసం సంబంధిత మార్గదర్శకాలు, నిబంధనలు ఈ–పాస్? వెబ్?సైట్?లో పొందుపరిచారు. అయితే కొత్త ట్యూషన్? ఫీజు విధానం అలాగే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థుల ఖాతాల్లోకి ఏడాదికి నాలుగు ఫేజ్?లుగా ట్యూషన్? ఫీజును ప్రభుత్వం చెల్లించనుంది. దీని ప్రకారం మొదటి విడత నిధులు ఆగస్టు 15న విడుదల చేయనున్నారు.

**ఏడాదికి నాలుగు సార్లు చెల్లింపులు**

ఆగస్టు 1 నుంచి నవంబర్ 30 వరకు అందిన దరఖాస్తులకు సంబంధించి రెండో విడత నిధులు డిసెంబర్ 30న జమ అవుతాయి. అలాగే డిసెంబర్ 1 నుంచి జనవరి 31 వరకు అందిన దరఖాస్తులకు సంబంధించిన మూడో విడత నిధులు ఫిబ్రవరి 28న విడుదల అవుతాయి. ఇక నాలుగవ దశ విషయానికొస్తే ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31 మధ్య అందిన అప్లికేషన్లకు 75 రోజుల్లోగా నిధులు పంపిణీ చేయనున్నారు. సెట్?లు, కౌన్సెలింగ్ ప్రక్రియలు ఇతర కారణాల వల్ల ఆలస్యం జరుగుతుందని ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు**

ఎస్సీ విద్యార్థుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటాను విడుదల చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాను విడుదల చేస్తుంది. అదేవిధంగా ఎస్టీ విద్యార్థుల విషయంలో రాష్ట్రం తన వాటాగా 25 శాతం విడుదల చేస్తుంది. అలాగే కేంద్రం 75 శాతం నిధులను సమకూరుస్తుంది. బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థుల బోధన రుసుముల్లో మాత్రం వంద శాతం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన పాలకవర్గం

**టీ మీడియా, జూన్ 30 పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ మున్సిపాలిటీలో నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ గణేష్‌ను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లారెడ్డి కౌన్సిలర్లు జములమ్మ శివసాయి తాటికొండ కృష్ణ పర్వీన్ షకిల్ భాగ్యలక్ష్మి శివ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గణేష్‌ను కలిసిన పాలకవర్గం సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిషనర్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు ముఖ్యంగా పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా వీధి దీపాలు రోడ్ల నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలనితెలిపారు. కమిషనర్ గణేష్ మాట్లాడుతూ పాలకవర్గం సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఫ్యాన్ల పంపిణీ

**టి మీడియా, జూన్ 30,జనగామ :**



పాలకుర్తి మండలం, గూడూరు గ్రామంలో డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిల సౌకర్యార్థం 10 ఫ్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప, ఉప సర్పంచ్ గుగ్గిళ్ళ కళ్యాణ్, ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అసిఫాకి ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప మాట్లాడుతూ డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు మెంబర్ చెరుపల్లి కుమారస్వామి, డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ సభ్యులు లింగంపల్లి రామస్వామి, చిక్కుడు రాములు, అనుముల మహేందర్, బెల్లి సంపత్, పులి కొమురెల్లి పాఠశాలకు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సేవలు

- **రెండు రోజులుగా పనిచేయని సర్వర్‌లు**

**టీ మీడియా, జూన్ 30 , హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్‌లు గత రెండు రోజులుగా పనిచేయకపోవడంతో భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దాంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్‌లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ–కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. దాంతో వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దాంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.



## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం

- **అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్**

**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో డి.టీ.వో ఆఫీస్ లో జిల్లా రవాణా సంస్థ అధికారి అయిన సురేష్ కుమార్ ఈ మధ్యనే జిల్లాకు బదిలీ అయి వచ్చినందున ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులను పరిచయం చేసిన తరువాత ఆయనకు ఘనంగా శాలువాతో అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకుడు కొత్తగొల్ల శంకర్, టీ.జే.ఎస్ నాయకులు మహమ్మద్ షఫీ, ఐక్యవేదిక నాయకులు రాజనగరం రామస్వామి, జుబేర్, ఉమేష్ తదితరులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఆయనతో మాట్లాడుతూ చిన్నచిన్న కార్మికులు అంటే ఆటో , జీపు డ్రైవర్లను మంచిగా చూసుకోవాలని, వారితో డబ్బులు తక్కువగా ఉన్న సహకరించాలని, కింది అధికారులు గానీ ఏజెంట్లు ఎవరు కూడా వారిని సతాయించకుండా చూడాలని చట్టాలను వారికి వివరించి సానుకూలంగా పనులు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## బెంగాల్‌లో పేలిన నాఫ్తా పైప్‌లైన్..

- **20 మందికి గాయాలు**

**టి మీడియా, జూన్ 30, హల్దియా:**




పశ్చిమ బెంగాల్‌లో ఉన్న నాఫ్తా పైప్‌లైన్ లో పేలుడు ఘటన జరిగింది. పుర్బా మిద్నాపూర్ జిల్లాలోని హల్దియా పెట్రోకెమికల్స్ సంస్థకు చెందిన పైప్‌లైన్ అగ్నిప్రమాదానికి గురైనట్లు అధికారులు చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఆ ప్రమాదంలో 20 మంది గాయపడ్డారు. హల్దియా మున్సిపాల్టీలోని 13వ వార్డులో ఉన్న కొన్ని ఇండ్లు ఆ మంటలకు ధ్వంసం అయ్యాయి. 12 ఫైరింజిన్లు మంటల్ని ఆర్పే ప్రయత్నం చేశాయి. ప్రమాద సమయంలో సమీపంలో ఉన్న కార్మికులకు కాలిన గాయాలు అయ్యాయి. విషమంగా ఉన్న వారిని కోల్‌కతా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం మంటల్ని అదుపులోకి తెచ్చినట్లు పోలీసులు చెప్పారు. ఫోమ్, ఫ్లై యాష్‌తో మంటల్ని ఆర్పే ప్రయత్నం చేశారు. నాఫ్తా పైప్‌లైన్‌లో లీకేజీ జరగడం వల్ల పేలుడు ఘటన జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఘటన పట్ల దర్యాప్తు మొదలుపెట్టినట్లు చెప్పారు. భీకర స్థాయిలో మంటలు రావడం వల్ల సమీపంలో ఉన్న రైల్వే పరికరాలు ధ్వంసం అయ్యాయి. దీంతో రైల్వే సేవలు స్తంభించాయి. ప్లాంట్ సమీపంలో కొందరు పైప్‌లైన్ నుంచి చోరీ చేస్తున్నట్లు తెలిసిందని, ఆ ప్రదేశంలో పేలుడు జరిగినట్లు భావిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. పెట్రో కెమికల్ ఉత్పత్తులకు చెందిన వ్యర్థమే నాఫ్తా. హైడ్రోకార్బన్ మిశ్రమం అయిన నాఫ్తా చాలా సులువుగా అంటుకుంటుంది. అక్రమ రీతిలో నాఫ్తాను పైప్‌లైన్ నుంచి చోరీ చేయడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## ఎస్ ఐ ఆర్ పంపిణీలో కౌన్సిలర్

**టీ మీడియా, జూన్ 30 పెబ్బేరు:**




వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం ప్రారంభమై నేటికి 3వ రోజు ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎద్దుల కరుణ శ్రీ సాయి నాథ్ ప్రతిరోజు 1వ వార్డులోనీ ఆయా బూతులలో అర్హులైన కొత్త ఓటర్ల నమోదు ఓటరు వివరాలలో ఉన్న తప్పుల సవరణ నకిలీ ఓట్ల గుర్తింపు తొలగింపు ప్రక్రియలో ఏనుమరేషన్ ఫారంశీ ఇంటింటికి పంచుతూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ప్రభుత్వ డబ్బును కాజేస్తున్న ఎంపీడీవో

- **బైట పడిన అవినీతి**

**టీ మీడియా జూన్ 30,కేసముద్రం:**




ఎంపీడీవో కార్యాలయంలో రోజుకు ఒకఅవినీతిబయటపడుతుంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రికవరీ సుమారు 13 లక్షల రూపాయలను కాజే యడానికి ప్రయత్నిస్తున్న ఎంపీడీవో 15 ఫైనాన్స్ వర్కులు చేసిన కాంట్రాక్టర్లకు ఎం.బి పరంగా వివిధ రకాల ప్రభుత్వానికి చెల్లించవలసిన కటింగ్ చేశారు. అందులో జీఎస్టీ, ఐటీ, క్యూసి, ఇ.ఎం.డీ ఫర్ క్యాష్ట, సీనియర్ ఏజ్ కటింగ్ చేసి మిగతా అమౌంట్ని కాంట్రాక్టర్కి చెల్లించారు. దీంట్లో ఇ.ఎం.డీ. కాంట్రాక్టర్ కి ఇవ్వవలసి ఉంటుంది. ఎప్పుడైతే ఒక పని పూర్తి అవుతుందో ఎం.బి చేసిన తర్వాత అ రికవరీ అమౌంట్, వివిధ శాఖలకు పంపించవలసి ఉంటుంది. కానీ అలా చేయకుండా ఎంపీడీవో తమ దగ్గరే ఉంచుకొని తన సొంతానికి వాడుకుంటున్నట్లు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. మేము ఇప్పటికే అప్పు తీసుకొచ్చి పెట్టాము ఇ.ఎం.డీ పస్తే మా పెట్రోల్ ఖర్చులైనా వెళ్తాయి కదా అని చెబుతున్నారు.

**ఆదర్శ పాఠశాలకు సంబంధించి...**

ఇది ఇలా ఉంటే 2024 సంవత్సరంలో సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద కేసముద్రం మండలానికి ఫస్ట్ దఫా సుమారుగా 62 లక్షలు మరో దఫా 32 లక్షలు జిల్లా కలెక్టర్ గారి నుండి మంజూరైనట్లు తెలుస్తుంది. అప్పట్లో కాంట్రాక్టర్లు అనేక స్కూళ్లలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద వర్కులు చేసి ఎం.బీ చేయించుకొని జీఎస్టీ, ఐటీ, వివిధ రకాల కటింగ్ చేసిన తర్వాత మిగతా అమౌంట్ ని కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగింది. లక్ష రూపాయల వర్క్ చేసినట్లయితే కటింగ్ తరువాత వారికి 70,000 నుంచి 80000 చేతికి వచ్చాయని కాంట్రాక్టర్లు చెప్తున్నారు. ఈ అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి రికవరీ అమౌంట్ అంతా కూడా డ్రాయింగ్ ఆఫీసర్ ఖాతాలో సుమారుగా 13 లక్షలు ఉన్నట్లు సమాచారం. ఇట్టి అమౌంటు ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంటుంది. కానీ అసలు ట్విస్ట్ ఇక్కడే మొదలైంది అడిగేది ఎవరూ లేరు అన్నట్టుగా ఎంపీడీవో ఆ 13 లక్షల నుండి తనకి ఇష్టం వచ్చినట్లు డబ్బులు డ్రా చేసుకుంటుంది. ఇదంతా ప్రభుత్వానికి మరియు కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన సొమ్ము.

# సరూర్‌నగర్‌లో భారీ బ్లాస్ట్

- **ధ్వంసమైన ఇంటి గోడలు**

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ సరూర్‌నగర్?లో భారీ పేలుడు సంభవించింది. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి ఇంట్లో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించగా, ప్రమాద తీవ్రతకు ఇల్లు ధ్వంసమైంది. ఇంటి గోడలు, తలుపులు, కిటికీలు అద్దాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అయితే ఘటన సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సంఘటన అనంతరం ఇంట్లోని గ్యాస్ స్టౌ, 3 గ్యాస్ సిలిండర్లు, ఫ్రిజ్, గీజర్?తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలించగా, అవన్నీ సురక్షితంగా ఉండటం మరింత మిస్టరీగా మారింది. ఇంట్లో అగ్ని ప్రమాదం ఆనవాళ్లు కూడా కనిపించలేదు. భారీ శబ్దానికి, ఇంటి ధ్వంసానికి కారణమేంటనేది ప్రశ్నార్థకంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

**కారణాల అన్వేషణలో అధికారులు**

సరూర్‌నగర్ పరిధిలోని బాపూనగర్? రోడ్ నెంబర్ 4లో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి దేవేందర్ అతని భార్య, కుమారుడితో కలిసి గత 24 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. అతని ఇంట్లోని కిచెన్‌లో ఈ ఘటన జరిగింది. నిపుణుల సహాయంతో ఇంటి ధ్వంసానికి గల అసలు కారణాలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పిన ఈ ఘటన, ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాచారం అందుకున్న సరూర్ నగర్ పోలీసులు, హైడ్రా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని భారీ శబ్దానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. ప్రమాద ఘటనపై ఎల్బీనగర్? ఏసీపీ కృష్ణయ్య స్పందించారు. వంట గదిలో గ్యాస్? లీక్? కావడం వల్లే పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నట్లు తెలిపారు. అయితే ఘటనకు గల కచ్చితమైన కారణాలను నిర్ధారించేందుకు పోలీసులు,సంబంధిత అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. పూర్తి విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఏసీపీ స్పష్టం చేశారు.



# రాయలసీమలో బంగారు గనులు

- **శ్రీసత్యసాయి జిల్లాలో నిక్షేపాల గుర్తింపు**

**టి మీడియా, జూన్ 30, రాయలసీమ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో సహజ వనరుల వేటపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో బంగారు గనుల అన్వేషణ ప్రక్రియను మరింత ముమ్మరం చేసింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిక్షేపాలు బయటపడగా, తాజాగా మరికొన్ని ప్రాంతాల్లో బంగారం నిల్వలు ఉన్నట్లు మైనింగ్ అధికారులు గుర్తించారు. గతంలో కర్నూలు జిల్లా జొన్నగిరి, చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతాల్లో బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించి తవ్వకాలు, పరిశోధనలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలోని జౌకల, రామగిరి ప్రాంతాల్లోనూ భారీగా బంగారం నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో ఈ ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.

ముఖ్యంగా శ్రీసత్యసాయి జిల్లాలోని ఎన్పీకుంట మండలం జౌకల ప్రాంతంలో ఖనిజాన్వేషణ ప్రక్రియను అధికారులు శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ ప్రాంతంలో బంగారం నిల్వల పరిమాణాన్ని, నాణ్యతను అంచనా వేసేందుకు వీలుగా పక్కా ప్రణాళికతో పరిశోధనలు నిర్వహిస్తున్నారు. జౌకల ప్రాంతంలో ఖనిజ నిల్వల అన్వేషణ కోసం మొత్తం ఆరు బ్లాకులను కేటాయించారు. ఇక్కడ నాలుగు దశల్లో సమగ్ర పరిశోధనలు జరగనున్నాయి. ఈ అత్యంత సాంకేతిక ప్రాధాన్యత కలిగిన పరిశోధనల బాధ్యతలను ప్రభుత్వం ఆరు ప్రముఖ ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించింది. ఈ ఏజెన్సీల నివేదికల ఆధారంగా తదుపరి తవ్వకాల ప్రక్రియపై స్పష్టత రానుంది: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో సహజ వనరుల వేటపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో బంగారు గనుల అన్వేషణ ప్రక్రియను మరింత ముమ్మరం చేసింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిక్షేపాలు బయటపడగా, తాజాగా మరికొన్ని ప్రాంతాల్లో బంగారం నిల్వలు ఉన్నట్లు మైనింగ్ అధికారులు గుర్తించారు. గతంలో కర్నూలు జిల్లా జొన్నగిరి, చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతాల్లో బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించి తవ్వకాలు, పరిశోధనలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలోని జౌకల, రామగిరి ప్రాంతాల్లోనూ భారీగా బంగారం నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో ఈ ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.



**వేగవంతమైన ఖనిజాన్వేషణ**

ముఖ్యంగా శ్రీసత్యసాయి జిల్లాలోని ఎన్పీకుంట మండలం జౌకల ప్రాంతంలో ఖనిజాన్వేషణ ప్రక్రియను అధికారులు శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ ప్రాంతంలో బంగారం నిల్వల పరిమాణాన్ని, నాణ్యతను అంచనా వేసేందుకు వీలుగా పక్కా ప్రణాళికతో పరిశోధనలు నిర్వహిస్తున్నారు. జౌకల ప్రాంతంలో ఖనిజ నిల్వల అన్వేషణ కోసం మొత్తం ఆరు బ్లాకులను కేటాయించారు. ఇక్కడ నాలుగు దశల్లో సమగ్ర పరిశోధనలు జరగనున్నాయి. ఈ అత్యంత సాంకేతిక ప్రాధాన్యత కలిగిన పరిశోధనల బాధ్యతలను ప్రభుత్వం ఆరు ప్రముఖ ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించింది. ఈ ఏజెన్సీల నివేదికల ఆధారంగా తదుపరి తవ్వకాల ప్రక్రియపై స్పష్టత రానుంది.

## ఫీజు రీయింబర్స్మెంట్ కు శాశ్వత పరిష్కారం

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ , ఎస్టీ , బీసీ , ఈబీసీ , మైనారిటీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జూన్ నెలకు సంబంధించి రూ. 250 కోట్ల నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసింది. విద్యా వ్యవస్థలో జాప్యానికి తావులేకుండా ఉండేందుకు.. ఇకపై ప్రతి నెలా నిరంతరాయంగా రూ. 250 కోట్ల చొప్పున ఆయా సంక్షేమ శాఖలకు నిధులను కేటాయిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను నేరుగా విద్యార్థుల ఆధార్ అనుసంధాన బ్యాంక్ ఖాతాల్లోనే మొత్తం 4 విడతల్లో జమ చేయాలని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

**ఆగస్టు 15న ఖాతాల్లోకి డబ్బులు**

ప్రభుత్వం ప్రకటించిన తాజా షెడ్యూల్ ప్రకారం.. ఏప్రిల్ 1 నుండి జులై 31 వరకు కొత్తగా ఫీజు రీయింబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థులందరికీ రాబోయే ఆగస్టు 15వ తేదీన నేరుగా వారి అకౌంట్లలోనే నిధులు డిపాజిట్ కానున్నాయి. లబ్ధిదారులు ఈ మొత్తాన్ని అందుకున్న 7 పనిదినాల్లోగా సంబంధిత విద్యా సంస్థలకు/కాలేజీలకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈ డిబిటి విధానం ద్వారా కాలేజీల యాజమాన్యాలకు, ప్రభుత్వానికి మధ్య ఉండే గందరగోళం తొలగిపోవడమే కాకుండా విద్యార్థులకు సకాలంలో లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అర్హులైన అభ్యర్థులు గడువు ముగిసేలోగా ఈపాస్ పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.

## తెలుగు రాష్ట్రాల్లో రేషన్ బియ్యం పంపిణీ

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్ బ్యూరో :**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రేషన్ కార్డుదారులకు పౌరసరఫరాల శాఖ కీలక సమాచారం అందించింది. జులై నెలకు సంబంధించిన కోటా బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని సన్నాహాలు పూర్తి చేశారు. బుధవారం నుంచే లబ్ధిదారులు తమ పరిధిలోని రేషన్ దుకాణాల ద్వారా ఈ బియ్యాన్ని పొందేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. గతంలో వేసవి తీవ్రతను, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పౌరసరఫరాల శాఖ లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించింది. అందులో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన మూడు నెలల కోటాను ఒకేసారి కలిపి పంపిణీ చేశారు. దీంతో కార్డుదారులు ఎండల్లో ప్రతి నెలా రేషన్ దుకాణాల చుట్టూ తిరిగే ఇబ్బంది తప్పింది. ఇప్పుడు వేసవి కాలం ముగియడంతో, జులై నెలకు సంబంధించిన కోటాను విడిగా అందించనున్నారు.

**దుకాణాలకు బియ్యం సరఫరా**

జులై నెలకు సంబంధించిన బియ్యాన్ని లబ్ధిదారులకు సకాలంలో అందించేందుకు పౌరసరఫరాల శాఖ పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే గోడౌన్ల నుండి రేషన్ దుకాణాలకు బియ్యాన్ని చేరవేసే (సరఫరా) ప్రక్రియ ప్రారంభమైంది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, స్టాక్ తక్కువ కాకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రేషన్ దుకాణాలకు చేరిన బియ్యాన్ని డీలర్లు రేపటి నుండే కార్డుదారులకు పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన సమయాల్లో బయోమెట్రిక్ లేదా ఐరిస్ ప్రమాణీకరణ పూర్తి చేసి జులై నెల కోటా బియ్యాన్ని తీసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.




## 'నాకు చదువుకోవాలని ఉంది...న్యాయం చేయండి..'


**టి మీడియా, జూన్ 30, గుంటూరు :**

గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో వింత ఫిర్యాదు అందింది. ఓ 15 ఏళ్ల బాలుడు చేసిన ఫిర్యాదు కలకలం రేపింది. తనను దత్తత తీసుకున్న తల్లిదండ్రులతో పాటు కన్న తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్పీ కార్యాలయానికి వచ్చాడు బాలుడు. తనకు చదువుకునే అవకాశం కల్పించాలని వేడుకోవడం అక్కడి అధికారులను కదిలించింది. బాలుడు సాకేత్ ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదవాల్సిన వయస్సులో ఉన్నాడు. తన ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం.. ఏడాది వయస్సులో ఉండగా వరుసకు బాబాయి, పిన్ని అయిన సురేశ్, మీనాలు తనను దత్తత తీసుకున్నారని పేర్కొన్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలు మాత్రమే ఉండటంతో తనను చట్టబద్ధంగా దత్తత తీసుకున్నారని, అందుకు సంబంధించిన పత్రాలను కూడా పోలీసులకు సమర్పించాడు. తన కన్న తల్లిదండ్రులు శ్రీదేవి, రమేశ్ కాగా, వారికి మరో ఇద్దరు కుమారులు ఉన్నారని వివరించాడు. అయితే గత ఏడేళ్లుగా దత్తత తల్లిదండ్రులు తనను సరిగా చూసుకోవడం లేదని, తాను చెడు అలవాట్లకు బానిసయ్యానని ఆరోపిస్తూ ఇంటి నుంచి పంపించేశారని బాలుడు వాపోయాడు. ఆ తర్వాత ఆశ్రయం కోసం కన్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లినా వారు కూడా తనను అంగీకరించలేదని తెలిపాడు. దీంతో ప్రస్తుతం క్యాటరింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, అయినప్పటికీ తనకు చదువుకోవాలనే కోరిక ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వ్యవహారంపై ఇప్పటికే నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎస్పీ దృష్టికి తీసుకొచ్చాడు. తన భవిష్యత్తు దృష్ట్యా కన్న, దత్తత తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. బాలుడి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఘటనను సీరియస్‌గా పరిగణించారు. దత్తతకు సంబంధించిన పత్రాలను పరిశీలించడంతో పాటు, రెండు కుటుంబాలకు చెందిన సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే బాలుడు చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# ఇళ్లకు తాళాలు-ఫోన్ చేసినా అందుబాటులోకి రారు

- సర్ పత్రాల పంపిణీలో బీఎల్‌వోలకు సమస్యలు

**టి మీడియా, జూన్ 30, కరీంనగర్ :**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సర్‌లో అప్పుడే సమస్యలు మొదలయ్యాయి. ఎన్యుమరేషన్ పత్రాలు ఓటర్ల వరకూ చేర్చేందుకు బీఎల్?వోలు తంటాలు పడుతున్నారు. ఇళ్లకు తాళాలు, వలసలు, మారిన చిరునామాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో తమ ఎన్యుమరేషన్ పత్రాలు ఎక్కడికి వచ్చాయో తెలియక కొంతమంది ఓటర్లు గందరగోళానికి గురవుతున్నారు. 2002 జాబితాలో ఇంటి పేర్లు, వ్యక్తుల పేర్లు సహా ఇతర సమాచారంలో దొర్లిన తప్పులు సైతం ఓటర్లను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సర్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. కరీంనగర్‌లో 1,338, పెద్దపల్లిలో 845, జగిత్యాలలో 785, సిరిసిల్లలో 549 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీలో సమస్యలు మొదలయ్యాయి. పత్రాలను పంపిణీ చేసేందుకు బూత్ స్థాయి అధికారులు తంటాలు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా తాళాలు వేసిన ఇళ్లు, వలస వెళ్లడం, ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాల్లో ఉండటం, అనారోగ్యం, శుభకార్యాలు వంటి కారణాలు ప్రధాన సమస్యగా మారాయి. ఇంటికి ఎన్నిసార్లు వెళ్లినా, ఫోన్ చేసి పత్రాలు తీసుకెళ్లమని చెప్పినా కొంతమంది స్పందించడం లేదని బీఎల్?వోలు వాపోతున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఏ ఇంటి వద్ద ఓటు నమోదై ఉంటే ఆ ఇంటికే ఎన్యుమరేషన్ పత్రాలు వస్తున్నాయి. అద్దె ఇళ్లలో ఉండే వాళ్లు ఇల్లు మారినా, ప్రాంతం మారినా, వలస వెళ్లినా ఎన్యుమరేషన్ పత్రాలు వచ్చినట్లుగా వారికి సమాచారం ఉండటం లేదు. శాశ్వతంగా వెళ్లిపోయినట్లు నమోదు చేసి బీఎల్?వోలు మమ అనిపిస్తున్నారు.

**గందరగోళంలో ఓటర్లు**

ఎన్యుమరేషన్ పత్రాలు అందిన ఓటర్లు సైతం వాటిని నింపేందుకు గందరగోళానికి గురవుతున్నారు. ఆన్‌లైన్‌లో ఎన్యుమరేషన్ పత్రాలు నింపే అవకాశం ఉన్నా, ఆధార్‌లో ఉన్న వివరాలతో సరిపోలితేనే వెబ్‌సైట్‌లో వివరాలు తీసుకుంటోంది. కొందరికి అలా లేకపోవడంతో ఆన్‌లైన్‌లో ఎన్యుమరేషన్ పత్రాలు నమోదు చేసే అవకాశం లేకుండా పోతోంది. 2002లో ఓటరు వివరాలు, సర్ సమాచారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది. కానీ ఓటర్లలో ఎక్కువ మంది నిరక్ష్యరాస్యులు, ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్ వినియోగించలేని వాళ్లే అధికంగా ఉన్నారు. వారికి 2002లో సర్ వివరాలు తెలియడం లేదు. అప్పటి నియోజకవర్గం, పోలింగ్ బూత్ నెంబర్, సెక్షన్, ఓటరు క్రమ సంఖ్య, పేరు, బంధుత్వం, బంధువు వివరాలు తెలియడం లేదు.

**ఎన్యుమరేషన్? పత్రాలు ఎవరూ నింపడం లేదు**

ఎన్యుమరేషన్ పత్రాలు అందరూ తీసుకుంటున్నారే గానీ ఎవరూ నింపడం లేదు. మళ్లీ బీఎల్?వోలు వచ్చినప్పుడు వారితోనే పూర్తి చేయిద్దామన్న భావనతో అలాగే పెడుతున్నారు. 2002 సర్ సమాచారాన్ని ఆఫ్‌లైన్‌లో ప్రతి బూతు వద్ద అందుబాటులో ఉంచాలనే డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. 2002లో సర్ సమాచారంతో ప్రస్తుత ఓటరు సమాచారం సరిపోలడం లేదు. అక్షర దోషాలు, పేర్లలో తప్పులు విపరీతంగా ఉన్నాయి. అలాంటి వాళ్లంతా తమ ఎన్యుమరేషన్ ఎలా పూర్తి చేయాలో తెలియక గందరగోళ పడుతున్నారు. జూన్ 24 వరకూ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి కానుంది. ఈలోపు మరిన్ని సమస్యలు వెలుగులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## బడిని బతికించండి..చేతులపై కలెక్టరేట్ కీ వచ్చిన దివ్యాంగుడు

**టి మీడియా, జూన్ 30,వరంగల్:**



అతడికి నడవడానికి కాళ్లులేవు.. కానీ, తన గ్రామ విద్యార్థుల భవిష్యత్ అంధకారం కాకూడదనే తపన ఉంది. ఆ తపనే అతడిని చేతులపై కిలోమీటర్ల దూరంలో ఉన్న వరంగల్ కలెక్టరేట్కు వచ్చేలా చేసింది. 40 ఏళ్ల చరిత్ర ఉన్న పాఠశాల ఇటీవల మూతపడడంతో 'బడిని బతికించండి ' అంటూ సోమవారం జరిగిన గ్రీవెన్స్లో వేడుకున్నాడు. అతడి తపన చూసిన జిల్లా అధికారులు వినతిప్రతం తీసుకుని సదరు వ్యక్తిని అభినందించారు.

వరంగల్ రాయపర్తి మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన గుమ్మడిరాజుల వెంకటేశ్వర్లు అనే దివ్యాంగుడు సోమవారం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చాడు. నడవలేని స్థితిలో ఉన్న ఆయన చేతుల సహాయంతోనే కలెక్టరేట్ కు వచ్చి తన గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను పునఃప్రారంభించాలంటూ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.

**వేల మందిని తీర్చిదిద్దిన బడి..**


ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిందని వేల మంది విద్యార్థులను ప్రయోజకులుగా మార్చిన ఆ సరస్వతీ నిలయం నేడు మూతపడటం అత్యంత బాధాకరం అన్నారు. బడికి పక్కా భవనం ఉన్నప్పటికీ, విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు, గ్రామంలో బడి బాట కార్యక్రమాలు కూడా చేపట్టడం లేదని తెలిపారు. పాఠశాల మూతపడటంతో గ్రామానికి చెందిన సుమారు 25 మంది చిన్నారి విద్యార్థులు చదువు కోసం ప్రతిరోజూ ఆటోల్లో పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ కుటుంబాలకు ఆర్థికంగా భారం కావడమే కాకుండా, పిల్లల భద్రతం స కూడా ఆందోళనకరంగా మారిందని తెలిపారు. కన్నతల్లి లాంటి బడిని కాపాడు కోవడానికి, పిల్లల చదువుల కోసం ఒక దివ్యాంగుడు కాళ్లు లేకపోయినా చేతులపై నడుస్తూ వచ్చి వేడుకుంటున్న తీరు అక్కడి వారిని ఎంతగానో చలింపజేసింది.

ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తమ గ్రామంలోని పాఠశాలను పునః ప్రారంభించి, పేద పిల్లల భవిష్యత్తును కాపాడాలని వెంకటేశ్వర్లు చేతులు జోడించి వేడుకున్న తీరు అత్యంత దయనీయంగా అనిపించిందని స్థానికులు అన్నారు.

## బయ్యారం పంచాయతీలో నిధుల గోల్మాల్

- వార్డు సభ్యులు డీపీఓకు పిర్యాదు

**టీ మీడియా, జూన్ 30, బయ్యారం:**



తెలంగాణ ప్రభుత్వం
మహబూబాబాద్ జిల్లా ప్రజావాణి రసీదు
అర్జీ సంఖ్య: DMHBD29062600217
అర్జీదారు పేరు: Y. Madhukar Raju
ఫిర్యాదు యొక్క సారాంశం: బయ్యారం మేజర్ గ్రామ పంచాయితీ పాత సెక్రెట... అవకతవకలపై విచారణ గురించి
మీ అర్జీ Mahabubabad Dist. Panchayat Office - మహబూబాబాద్ కి ప...

పంచాయతీ కార్యదర్శి నిధులు గోల్మాల్ చేశారంటూ బయ్యారం ఏడుగురు వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గత సర్పంచ్ పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో పంచాయతీ కార్యదర్శి నిధులు గోల్మాల్ చేశారంటూ బయ్యారం ఏడుగురు వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో డీపీఓకు, డిఎల్పిఓ స్వరూపలకు ఫిర్యాదు చేసినట్లు వార్డు సభ్యులు కత్తి రమేష్, మధుకర్ రాజ్, కళింగ రెడ్డి, విజయ, జానిమియా తదితర సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పంచాయతీ కార్యదర్శి శానిటేషన్ బ్లీచింగ్ పౌడర్కు లక్షన్నర, పైప్ లైన్ రిపేరుకు మూడు లక్షలు, ట్రాక్టర్ డీజిల్ కు 88,000 వేలు ఆఫీస్ మెయింటెనెన్స్ లక్ష రూపాయలు, ఆఫీస్ స్టేషనరికి లక్షన్నర మొత్తం ఇతర ఖర్చులకు ఎంబీ రికార్డు లేకుండానే సుమారు గా 6 లక్షలు ప్రస్తుత సర్పంచ్, ఉప సర్పంచ్, బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి గుట్టు చప్పుడు కాకుండా సభ్యులకు తెలియచేయకుండా బిల్లులకు సహకరిస్తూ కాగితాలపై సంతకాలు చేసి కాజేశారని ఆరోపిస్తూ, జిల్లా అధికారులకు వార్డు సభ్యులు ఫిర్యాదు చేశారు.

**పంచాయితీలో గత సంవత్సరం కాలంలో...**

దీనిపై ఎంపీఓ నాగరాజు వివరణ కోరగా గ్రామపంచాయతీ బిల్లుల విషయంపై ఫిర్యాదు నాకు అందలేదని, పిర్యాదు అందిన తరువాత విచారణ చేసి చర్యలు ఉంటాయని తెలిపారు. దీనిపై ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి రాంబాబు వివరణ కోరగా గత పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ వారు పెట్టిన ఖర్చులకు ఎంబీ రికార్డు చూపెట్టారని, దీనిపై ప్రస్తుత వార్డు సభ్యులకు, సమాచారం తెలుపకపోవడంతో, పంచాయితీలో గత సంవత్సరం కాలంలో నిధులు అక్రమాలు జరిగినట్లు డీపీఓకి ఫిర్యాదు చేసింది. చేసినట్లు సమాచారం అందిందని తెలిపారు, దీనిపై డిఎల్పిఓ స్వరూప వివరణ కోరగా.. బయ్యారం గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో నిధుల దుర్వినియోగం అయింది అంటూ 6గురు వార్డు సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ దేపట్టి నిధుల దుర్వినియోగం జరిగినట్లయితే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పోలీసు వాహనానికి 71 ట్రాఫిక్ చలాన్లు

- రూ.36 వేలకుపైగా ఫైన్

**టి మీడియా, జూన్ 30, ఢిల్లీ బ్యూరో :**



సాధారణంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి పోలీసులు జరిమానాలు విధిస్తుంటారు. రెడ్? సిగ్నల్ దాటినా, హెల్మెట్ లేకుండా ప్రయాణించినా, అతివేగంగా వాహనం నడిపినా, సీట్? బెల్ట్ పెట్టుకోకపోయినా చలానా తప్పదు. కానీ అదే చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు వాహనమే వరుసగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే? అలాంటి ఆసక్తికర ఘటన కర్ణాటకలో వెలుగుచూసింది. అత్యవసర సేవల కోసం వినియోగించే '112' పెట్రోలింగ్ వాహనంపై ఏకంగా 71 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదయ్యాయి.

కర్ణాటకలోని మైసూర్?కు చెందిన న్యాయవాది పునీత్ న్యూ కోర్ట్ సమీపంలో నిలిపి ఉంచిన పోలీసు పెట్రోలింగ్ వాహనం నంబర్‌ను ట్రాఫిక్ పోర్టల్‌లో పరిశీలించారు. దానిపై ఏకంగా 71 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు ఉన్నట్లు ఆయన గుర్తించారు. అనంతరం ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ, మైసూర్ సిటీ పోలీస్ అధికారిక ఖాతాతో పాటు రాష్ట్ర హోం మంత్రిని ట్యాగ్ చేసి, "ఈ జరిమానా ఎవరు చెల్లిస్తారు?" అని ప్రశ్నించారు. దీంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**రూ.18,250 జరిమానా బకాయి**

కర్ణాటక పోలీసు శాఖకు చెందిన '112' అత్యవసర సేవా పెట్రోలింగ్ వాహనం (ఖూ–55–+–0433)పై 2024 జూలై 5 నుంచి 2026 జూన్ 10 మధ్య కాలంలో మొత్తం 71 ట్రాఫిక్ కేసులు నమోదయ్యాయి. వీటిలో ఎక్కువశాతం సీట్ బెల్ట్ ధరించకపోవడానికి సంబంధించినవే ఉన్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' (ఐటీఎంఎస్) కెమెరాలు ఈ ఉల్లంఘనలను గుర్తించి ఆటోమేటిక్‌గా చలాన్లు నమోదు చేశాయి. ఫలితంగా ఈ వాహనంపై సుమారు రూ. 36,500 జరిమానా ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ చలానాలపై 50 శాతం రాయితీ ప్రకటించినప్పటికీ, ఈ వాహనంపై ఇంకా రూ.18,250 జరిమానా బకాయి ఉన్నట్లు సమాచారం. దొడ్డ గడియార, న్యూ కోర్ట్ కాంప్లెక్స్, కువెంపు నగర్, సయాజీరావు రోడ్, జెకె మైదాన్, ఉదయగిరి సర్కిల్ తదితర ప్రాంతాల్లో ఈ ఉల్లంఘనలు నమోదైనట్లు వెల్లడైంది.

**'చట్టం అందరికీ సమానమే'**

ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన ప్రభుత్వ, పోలీసు శాఖ వాహనాలపై మైసూరు నగర క్రైమ్, ట్రాఫిక్ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సుందర్ రాజ్ స్పందించారు. "ట్రాఫిక్ చట్టాలు అందరికీ సమానంగా వర్తిస్తాయి. నియమాలను ఎవరు ఉల్లంఘించినా అది తప్పే అవుతుంది. ప్రభుత్వ వాహనంలో వెనుక సీటులో కూర్చున్న అధికారులు లేదా వీఐపీలు కాకుండా, వాహన డ్రైవర్లే ట్రాఫిక్ నియమ ఉల్లంఘనకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది" అని అన్నారు. '112' పెట్రోలింగ్ వాహనంపై నమోదైన కేసులను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పోలీసు శాఖకు చెందిన వాహనంపైనే ఇంత పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ కేసులు నమోదవడం ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. చట్టాన్ని అమలు చేసే వ్యవస్థే నిబంధనలు పాటించకపోతే ప్రజలకు ఎలాంటి సందేశం వెళ్తుందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, "చట్టం ముందు అందరూ సమానమే" అని అధికారులు స్పష్టం చేయడం, ఈ ఘటనపై విచారణకు ఆదేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇక నుంచి ప్రతి వారం ఇంటర్ ప్రాక్టికల్స్..

- బోర్డు నిర్ణయం..

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్? బ్యూరో :**



ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఇంటర్మీడియట్ ఫస్టియర్ ప్రాక్టికల్స్ నిర్వహణపై ఇంటర్ బోర్డు దృష్టి సారించింది. ప్రతి వారం ప్రాక్టికల్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చింది. ఇప్పటికే ప్రాక్టికల్ పరీక్షల అంశాలను వెల్లడించిన బోర్డు.. మరో 15 రోజుల్లో ప్రాక్టికల్స్‌కు సంబంధించిన విధివిధానాలతో మాన్యువల్‌ను విడుదల చేసి, బోర్డు వెబ్‌సైట్‌లో పెట్టనుంది. ఈ విషయాన్ని బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు. గత ఏడాది వరకు ఇంటర్మీడియట్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేవారు. ఈ ఏడాది నుంచి ఫస్టియర్‌లో కూడా ప్రాక్టికల్స్ పెట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఎంపీసీ 60 మార్కుల ప్రాక్టికల్స్‌కుగానూ ఫస్టియర్‌లో 30 మార్కులకు, సెకండియర్‌లో 30 మార్కులకు పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. అదేవిధంగా బైపీసీ 120 మార్కుల ప్రాక్టికల్స్‌కుగానూ ఫస్టియర్‌లో 60 మార్కులకు, సెకండియర్‌లో 60 మార్కులకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. కాగా, ఈసారి గణితానికి కూడా అంతర్గత మార్కులు ఉంటాయని బోర్డు ప్రకటించింది.

## జమ్ము కశ్మీర్‌లో పోలియో ఫ్రీ పాకిస్థాన్ పోస్టర్లు కలకలం

- విచారణకు సీఎంఓ ఆదేశం

**టి మీడియా, జూన్ 30, ఢిల్లీ బ్యూరో :**




జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీలో 'పోలియో రహిత పాకిస్థాన్' అనే పోస్టర్? తీవ్ర కలకలం సృష్టించింది. ఈ నినాదంతో పల్స్ పోలియో టీకా ప్రచార కార్యక్రమం వ్యాప్తి చెందడంపై ఆరోగ్య శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "పోలియో రహిత పాకిస్థాన్" అనే నినాదంతో అనధికారికంగా, తప్పుదోవ పట్టించే విధంగా చలామణి అవుతున్న కరపత్రంపై బ్లాక్ మెడికల్ ఆఫీసర్ (బీఎంఓ) నుంచి అధికారులు తక్షణ వివరణ కోరారు. ఒక రోజులోగా కండి అధికారి నుంచి తక్షణ వివరణ కోరుతూ రాజౌరి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) ఉత్తర్వులు జారీ చేశారు.సీఎంఓ అధికారిక ప్రకటన ప్రకారం ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ (ఐపిపిఐ) ప్రోగ్రామ్, 2026కు సంబంధించిన ఒక ప్రకటన సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం అయ్యింది. ఇది కండి బీఎంఓ కార్యాలయం ద్వారా అధికారికంగా జారీ చేసినట్లుగా ఒక అభిప్రాయాన్ని కలిగించిందని అన్నారు. ఆ మెటీరియల్‌ను పరిశీలించగా, దానిపై జాతీయ అత్యవసర కార్యకలాపాల కేంద్రం లోగో, "పోలియో రహిత పాకిస్థాన్" అనే నినాదం ఉన్నట్లు తేలింది. వీటికి జమ్మూ కశ్మీర్ ఆరోగ్య, వైద్య విద్యా శాఖకు గానీ, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు గానీ సంబంధించిన ఏ కార్యక్రమానికి లేదా సమాచారానికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.ప్రస్తుతం పరిశీలనలో ఉన్న బి ఎం ఓ పేరు, హోదా కూడా ఆ కరపత్రంలో ఉన్నాయి. ఆ లోగో, నినాదం ప్రాథమికంగా అనధికారికమైనవని ప్రకటనలో పేర్కొన్నారు. ఇవి తప్పుదోవ పట్టించేవని, ప్రభుత్వ అధికారిక ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో గందరగోళం సృష్టించే అవకాశం ఉందని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అయూబ్ లోన్ ఈ ప్రకటన మెటీరియల్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేశారని ఆ లేఖలో చెప్పారు. ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఇది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసి, విభాగానికి అపఖ్యాతిని తెస్తుందని పేర్కొన్నారు.

ఆ మెటీరియల్‌ను అధికారిక అనుమతితో తయారు చేశారా, ఆమోదించారా, ముద్రించారా, ప్రచురించారా లేదా ప్రచారం చేశారా అనే దానిపై ఒక రోజులోగా వివరణాత్మక నివేదిక, లిఖితపూర్వక వివరణ సమర్పించాలని బి ఎం ఓ ను ఆదేశించారు. కరపత్రాన్ని తయారుచేయడం, రూపకల్పన, ఆమోదించడం, ముద్రించడం, పంపిణీ చేయడానికి బాధ్యత వహించిన అధికారులు లేదా సంస్థలను గుర్తించమని కూడా సీఎంఓ స్పష్టం చేశారు.ఎవరి అధికారంతో లోగో, విషయాలు పొందుపరచారో వివరించాలంటూ అడిగారు. దానిని వ్యాప్తికి చేసేందుకు ఎందుకు అనుమతించారో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నుంచి కూడా వివరణ కోరారు. ఆఫీసు పేరుతో ఎటువంటి సమాచారం, ప్రకటన, పోస్టర్, కరపత్రం లేదా సోషల్ మీడియా కంటెంట్‌నైనా సరే, తగిన పరిశీలన, ఆమోదం లేకుండా విడుదల చేయకూడదని లేదా ప్రచారం చేయకూడదని సీ ఎం ఓ ఆదేశించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014 మార్చి 27న భారత్?ను పోలియో రహిత దేశంగా ప్రకటించింది. ఆ హోదాను నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగా భారత్? జూన్ 28 నుంచి జూన్ 30 వరకు 'ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 2026'ను నిర్వహిస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం జూలై 1 వరకు పొడిగించారు. 0–5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. పల్స్ పోలియోలో భాగంగా నిర్దేశిత ప్రాంతాలతోపాటు సంతలు, జాతరలు, ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు.




## రోడ్డుపై గుంతలను సరి చేయించిన కౌన్సిలర్

**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :**

రోడ్డుపై ఉన్న ఎత్తుపల్లాలను (గుంతలను) మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ ఏరువా అరుణ మెకానిక్ శీను స్వయంగా చొరవ తీసుకుని సరిచేయించడం అనేది స్థానిక ప్రజాప్రతినిధుల బాధ్యతా యుతమైన ప్రవర్తనకు, ప్రజల సమస్యల పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి చర్యల వల్ల ప్రజా రవాణా మెరుగు పడటమే కాకుండా ప్రమాదాల తీవ్రత కూడా తగ్గుతుంది. వనపర్తి జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ రోడ్డు పైన గుంతలు మిట్టలు ఉన్నాయని తెలిసి జెసిబిని తెప్పించి రోడ్డు గుంతల మిట్టలను మొత్తం నీట్ గా చేపియడం జరిగింది.

## సీఎం, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**టి మీడియా, జూన్ 30, ముదిగొండ**



కాంగ్రెస్ పార్టీ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ముదిగొండ మండల ప్రధాన సెంటర్లో రైతు భరోసా నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు, మండల కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి, మేడేపల్లి పిఎసిఎస్ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, అయినల నరసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, జోన్ ఇన్చార్జిలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్యనిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**టీ మీడియా, జూన్ 30, రామకృష్ణాపూర్:**




క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామానికి చెందిన గజ్జి వెంకటేష్ (40) అనే వ్యక్తి హత్యకు గురైన ఘటన గురించి మృతుని భార్య గజ్జి మమత ఆర్కెపి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా హత్య కేసు నమోదు అయినది. మందమర్రి సిఐ పి.రమేష్ ఆధ్వర్యంలో ఆర్కెపి ఎస్సై జె శ్రీధర్, వారి సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి నిందుల కొరకు వెతకగా సాయంత్రం నిందితుడు ఓడ్డేపల్లి రాజ్‌కుమార్ శ్రీ రామ కాలనీ కమాన్ ముందు, కుర్మపల్లి ఫ్లై ఓవర్ దగ్గర సీఐ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆర్కెపి పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ నిదితుడు ఓడ్డేపల్లి రాజ్‌కుమార్ పాత కక్షలు మనసులో పెట్టుకొని మృత్తిడిని హత్య చేసినాడని చెప్పారు.నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా,న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా ప్రజలు వ్యక్తిగత వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించకుండా,చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలని ఆర్కెపి పోలీసులు విజ్ఞప్తి చేశారు.సమయస్ఫూర్తితో వ్యవహరించి నిందుతున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన,మందమర్రి సిఐ, పట్టణ ఎస్సై ని,పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.





## పుర కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం

**టీ మీడియా, జూన్ 30, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో రెండు అంశాలతో కూడిన ఎజెండాను మేనేజర్ డి స్వామి, కౌన్సిల్ సభ్యులందరికీ చదివి వినిపించగా కౌన్సిల్ సభ్యులందరు కూడా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, కమిషనర్ మారుతి ప్రసాద్ ,కౌన్సిల్ సభ్యులు, సతీష్, కిరణ్, వీరన్న, సాయి నిఖిల్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను సమాజ సేవకులుగా నెరవేర్చినట్లే

**టీ మీడియా, జూన్ 30, వనపర్తి బ్యూరో :**



మహనీయులు భౌతికంగా లేకున్నా వారి ఆశయాలు సజీవంగా ఉండాలంటే సమాజసేవకులుగా మారాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రం ఫంక్షన్ హాల్ లో మంగళవారం బచ్చలి కూర పరమేశ్వర్ మాదిగ పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానవ జీవితం శాశ్వతం కాదని, వారు ఎంచుకున్న మార్గాలు, ఆశయాలు మాత్రమే సజీవంగా సమాజంలో జీవిస్తాయని మహనీయులు అంబేద్కర్, పూలే, మహేంద్ర నాథ్, మల్లు అనంత రాములు ఆశయాల సాధనకు అందరం కృషి చేద్దామన్నారు. పుట్టిన మానవుడు గిట్టగా తప్పదని, అలాగే ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పక చేపట్టాల్సిందేనని ఆయన గుర్తు చేశారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పరమేశ్వర్ దంపతులను, కుటుంబాన్ని ఆశీర్వదించడం హర్ష నీయమన్నారు. పదవి విరమణ అనంతరం పరమేశ్వర్ పూర్తిస్థాయిలో సమాజంలోని పీడిత వర్గాల ఉన్నతి కోసం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, కొమ్ము రాములు, గంధం గట్టయ్య, గాయకులు రాజారాం ప్రకాష్, గంధం నాగరాజు, గంధం పరాజ్యోతి, గంధం భాస్కర్, తాడిపర్తి శాంతయ్య, కేటీ బెంజమిన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మెకానిక్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, జూన్ 30 పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన మనోహర్ గౌడ్ (గిరిజాగౌడ్) టి ఎస్ ఆర్ టి సి గద్వాల డిపోలో మెకానిక్ గా విధులు నిర్వహిస్తున్నారు .విధి నిర్వహణలో అంకితభావం స్నేహ శీలి నిబద్ధత చాటుకునీ అందరి మన్ననలు పొందిన గిరిజా గౌడ్ పదవి విరమణ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు గద్వాల ఆర్టీసీ బస్ డిపోలో జరిగిన పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులకు సకాలంలో మరమ్మతులు చేస్తూ ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పిస్తున్న మనోహర్ గౌడ్ సేవలు అభినందనీయం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తూ బస్సులు ఎక్కడా ఆగిపోకుండా చూసే మెకానిక్‌ల కృషి వల్లే ప్రజా రవాణా వ్యవస్థ సజావుగా నడుస్తోంది అని కొనియాడారు ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటేష్ సాగర్ రణధీర్ రెడ్డి ఆర్ టి సి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు భరోసా

## రూ.2,482 కోట్లు విడుదల

ఇచ్చారా? అని ప్రశ్నించారు.

**కేసీఆర్ మళ్లీ వస్తే చేసేదేమీ ఉండదు**

ఊరూరికి బెల్ట్? షాప్ తెప్పి తాగుడు కల్చర్ తెచ్చారన్నారు. కేసీఆర్, మోదీ, కాంగ్రెస్? పాలనపై చర్చ పెడదామని అన్నారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ అన్నారని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు, ఇచ్చారా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బంగాల్?లో ఉడికిన పప్పులు తెలంగాణలో ఉడకవన్నారు. అక్కడ గెలిచేందుకు బీజేపీ 15 ఏళ్లు పట్టిందని తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడానికి మరో 15 ఏళ్లు పడుతుందన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తెచ్చామన్న సీఎం మహిళలకు ఉచిత ప్రయాణం ఇస్తున్నామని ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారని మండిపడ్డారు. మహిళలచే సోలార్ విద్యుత్ ప్లాంట్ పెట్టించి వ్యాపారులుగా చేశామన్నారు. రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ప్రభుత్వంలో ప్రతిశాఖలో కొలువులు భర్తీ చేశామన్నారు. కేసీఆర్ మళ్లీ వస్తే చేసేదేమీ ఉండదన్నారు.

## సీఎస్ బాధ్యతలు స్వీకరించిన

# సంజయ్ జాజు

### పదవీ విరమణ చేసిన రామకృష్ణారావు

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్? బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ కొత్త ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు బాధ్యతలు స్వీకరించారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టే ముందు సంజయ్ జాజు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడి నుంచి రామకృష్ణారావుతో కలిసి నేరుగా సచివాలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. కొత్త సీఎస్?కు పలువురు ఐఏఎస్, ఐపీఎస్, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.



మధ్యప్రదేశ్‌కు చెందిన తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు, 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో ఉండనున్నారు. సంజయ్ జాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, కేంద్ర సర్వీసుల్లో కీలక బాధ్యతల్లో పని చేశారు. క్షేత్రస్థాయి పోస్టులు మరోవైపు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాలనాపరమైన ఉన్నత హోదాల్లో చేసిన అనుభవం ఉంది. ముఖ్యంగా ఈ గవర్నెన్స్, పరిపాలనలో డిజిటల్ వినియోగంపై సంజయ్ జాజుకు పట్టు ఉంది.

**'మీ సేవ'ను తేవడంలో కీలక పాత్ర**

మెకానికల్ ఇంజినీరింగ్?లో ఎంటెక్, ఎంబీఏ ఫైనాన్స్ చదివిన సంజయ్ జాజు ఏపీలోని విజయవాడ సబ్ కలెక్టర్, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, హైదరాబాద్, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ, పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఈ గవర్నెన్స్ కార్యదర్శిగా ఉన్నప్పుడు మీ సేవ ప్రాజెక్టు ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడంలో సంజయ్ జాజు కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి కేంద్ర సర్వీసుల్లో ఉన్న సంజయ్ జాజు, 2014 నుంచి 2018 వరకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా పని చేశారు. ఆ సమయంలోనే ఎన్‌హెచ్‌ఐడీసీఎల్ పూర్తి డిజిటల్ వ్యవస్థగా మారి జాతీయ ఈ గవర్నెన్స్ గోల్డ్ అవార్డు అందుకుంది. ఆ తర్వాత ఐదేళ్లు రక్షణ శాఖలో జాయింట్ సెక్రటరీ, అదనపు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. యూనియన్ సెక్రటరీగా పదోన్నతి పొందిన తర్వాత రెండేళ్ల పాటు సమాచార, ప్రసార శాఖకు నేతృత్వం వహించారు.

**అదనపు బాధ్యతలు**

రెండు సంవత్సరాల నుంచి ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్ జాజు, ఇటీవలే తెలంగాణకు కేడర్‌కు తిరిగి వచ్చారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్‌గా కూడా సంజయ్ జాజు అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. కీలకమైన ప్రాజెక్టులను పర్యవేక్షించేందుకు సీఎంవోలో ఏర్పాటు చేసిన స్పీడ్ విభాగం సీఈవోగా అదనపు బాధ్యతలూ నిర్వహిస్తారు. సీఎంవోలోని ఇండస్ట్రీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ ప్రత్యేక సీఎస్‌గా కూడా సంజయ్ జాజు వ్యవహరిస్తారు.

## సాదాబైనామా...

# భూముల సమస్యకు చెక్

### అర్హులైన వారికి పట్టాదారు హక్కులు



**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా భూముల సమస్యల పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. 9.25 లక్షల దరఖాస్తులను పరిశీలించి 6 లక్షలకుపైగా నోటీసులను రెవెన్యూ శాఖ జారీ చేసింది. నిర్ణీత గడువులోగా విచారణలు పూర్తి చేసి అర్హులైన రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

**తెల్ల కాగితాలపై భూముల క్రయవిక్రయాలు**

తెలంగాణలో సాదాబైనామా భూముల సమస్య దశాబ్దాలుగా రైతులను వెంటాడుతోంది. అధికారిక రిజిస్ట్రేషన్ లేకుండా తెల్ల కాగితాలపై జరిగిన భూముల క్రయవిక్రయాలు అధికారిక రికార్డుల్లో నమోదు కాకపోవడంతో లక్షలాది మంది రైతులు తమ భూములపై చట్టబద్ధమైన హక్కులు పొందలేకపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 9.25 లక్షల మంది రైతుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వారు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, పంట బీమా తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

**పరిశీలనకు ప్రత్యేక నిబంధనలు**

2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులను స్వీకరించింది. అయితే న్యాయపరమైన వివాదాలు, చట్టపరమైన అడ్డంకులు ఎదురుకావడంతో సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఏ మాత్రం ముందుకు సాగలేదు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అలాగే సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక నిబంధనలు రూపొందించింది.

**6 లక్షల మందికి నోటీసులు**

సాదా బైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసిన వారిలో అర్హత కలిగిన చిన్న, సన్నకారు రైతులకు ఆ భూములపై చట్టబద్ధమైన హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మందికి నోటీసులు జారీ చేయగా మిగిలిన నోటీసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అర్హులైన వారికి పట్టా పాస్?బుక్?లు

సాదాబైనామా దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. అర్హత ఉన్న దరఖాస్తులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో గ్రామస్థాయిలో విచారణలు నిర్వహించి సంబంధిత భూములపై అభ్యంతరాలను స్వీకరించి, నిశితంగా పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి సెక్షన్ 13(బీ) ప్రక్రియ ద్వారా సంబంధిత భూములపై పట్టాదార్ హక్కులు కల్పిస్తారు.

**3 లక్షల మందికి పైగా పట్టాలు జారీ**

భూభారతి అమలులో భాగంగా సర్వే మ్యాప్ ఆధారిత రిజిస్ట్రేషన్ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా పారంభించిన ప్రభుత్వం దానిని దశల వారీగా అన్ని జిల్లాలకు విస్తరించాలని నిర్ణయించింది. భూమి సర్వే, స్టాంపులు- రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డులను ఒకే వ్యవస్థలో సమన్వయం చేయడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 3.65 లక్షలకుపైగా పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు ప్రభుత్వ అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.

# 4.35 కోట్లు దాటేసిన తెలంగాణ జనాభా!



### గోవా కంటే హైదరాబాద్‌లో ఉన్న కుటుంబాలే ఎక్కువ

**టి మీడియా, జూన్ 30, హైదరాబాద్? బ్యూరో :**

తాజాగా కేంద్రం చేపట్టిన జనగణన లెక్కల్లో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం కుటుంబాల సంఖ్య సుమారు కోటీ 14 లక్షలని అంచనా వేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారికంగా ఇంకా ఎలాంటి సమాచారం లేదు. 2027 ఆఖరు నాటికి ఈ లెక్కలు అధికారికంగా వెల్లడయ్యే అవకాశం ఉంది. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు సర్వేలు నిర్వహించింది. దాంట్లో వెల్లడైన గణాంకాలతో పోల్చితే తాజా లెక్కల్లో కుటుంబాల సంఖ్య అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా లెక్కల ప్రకారం ఓఆర్ఆర్ లోపల గ్రేటర్ హైదరాబాద్‌లో 36 లక్షల కుటుంబాలు నివసిస్తున్నట్టు సమాచారం. ఇది గోవా రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల సంఖ్య కన్నా ఎక్కువ.

**6 నెలల క్రితం సమగ్ర కుటుంబ సర్వే**

రాష్ట్ర ప్రభుత్వం 6 నెలల క్రితం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. దాంట్లో రాష్ట్ర జనాభా 3.55 కోట్లుగా తేలింది. అయితే ఆ సమయంలో 3 శాతం ప్రజలు సర్వేకు సహకరించలేదని ప్రభుత్వం తెలిపింది. అప్పుడు ప్రభుత్వం రాష్ట్ర జనాభా దాదాపు 3.65 కోట్లలోపే ఉన్నారని భావించింది. కానీ తాజా జనగణన సర్వే ప్రకారం ఆ సంఖ్య సుమారు 4.35 కోట్లు దాటినట్లు తెలుస్తోంది.

**తెలంగాణలో తొలిసారిగా జనాభా లెక్కలు**

తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ ఏడాదే కేంద్రం రాష్ట్రంలో తొలిసారిగా అధికారికంగా జనాభా లెక్కలను సేకరిస్తోంది. అయితే వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరి వివరాలను 2027 ఫిబ్రవరిలో రెండో దశ కింద తీసుకోనున్నారు. వచ్చే నెలలో నల్గొండ జిల్లా తిప్పర్తి, భద్రాద్రి జిల్లాలో పినపాక, హైదరాబాద్? శివారులోని రామచంద్రపురంలో ప్రయోగాత్మకంగా సేకరించనున్నారు. దీనిని ఆన్?లైన్?లో నమోదు చేసుకోనున్నారు. అయితే ఈ పైలట్ ప్రాజెక్టులో ఎదురయ్యే లోటుపాట్లను సరిదిద్దుకుని, 2027 ఫిబ్రవరిలో పూర్తి స్థాయిలో సర్వే చేపట్టనున్నారు. ఈ మేరకు 3 రోజుల క్రితమే కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. జనాభా లెక్కల్లో భాగంగా మొదటి దశలో ఇంటింటికీ తిరిగి కుటుంబాలను, భవనాలు, ఇళు ్ల, వేరే అన్ని రకాల కట్టడాలను నమోదు చేశారు. ఈ ప్రక్రియను మే 11 నుంచి జూన్? 9 వరకు జరిపారు.

**2010-11లో అధికారికంగా లెక్కలు**

2010-11లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జనాభా లెక్కలను సేకరించింది. ఆ సమయంలో ఉమ్మడి రాష్ట్రం ఉంది. అప్పుడు తెలంగాణ ప్రాంతం మొత్తం జనాభా 3.50 కోట్లు ఉండగా, కుటుంబాలు 83.03 లక్షలుగా తేలింది. అదే సంఖ్య ప్రస్తుతం అదనంగా 85 లక్షలు, కుటుంబాల సంఖ్య 31 లక్షలు పెరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఉమ్మడి జిల్లాల ప్రకారం కుటుంబాల సంఖ్యను ప్రకటించారు. దాంట్లో 12.35 లక్షల కుటుంబాలతో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లా 10.43 లక్షల కుటుంబాలతో ఫస్ట్? ప్లేస్?లో ఉంది. ఇప్పుడు రంగారెడ్డిని కొత్త జిల్లా సరిహద్దుల ప్రకారం లెక్కించారు.

**36 లక్షల కుటుంబాలతో హైదరాబాద్ టాప్**

ఇప్పుడు నగరపాలక సంస్థల సరిహద్దుల ప్రకారం జనాభా లెక్కలను విడిగా లెక్కిస్తున్నారు. తాజా అంచనాల ప్రకారం 60 వేల కుటుంబాలతో మంచిర్యాల అతి తక్కువ స్థానంలో ఉన్నట్టు తేలింది. అలాగే రామగుండంలో 63 వేల కుటుంబాలు ఉన్నాయి. 36 లక్షల కుటుంబాలతో హైదరాబాద్? టాప్?లో ఉంది. వరంగల్‌లో 2.55 లక్షల కుటుంబాలు ఉండగా, కరీంనగర్‌లో 1.18 లక్షల కుటుంబాలు ఉన్నాయి. నిజామాబాద్‌లో మొత్తం కుటుంబాల సంఖ్య 1.06 లక్షలు. ఇక ఖమ్మంలో లక్ష కుటుంబాలు. మహబూబ్‌నగర్‌లో 63 వేల కుటుంబాలున్నట్లు తెలుస్తోంది.



## సర్ ప్రక్రియ, ఈసీ పాత్రపై

# విపక్షాల అభ్యంతరం

### సీజేఐకు 23 పార్టీలు సంయుక్త లేఖ

**టి మీడియా, జూన్ 30, ఢిల్లీ బ్యూరో :**

దేశంలో ఎన్నికల ప్రక్రియ, సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్?) అంశాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. సర్? ప్రక్రియపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్?కు ఇండియా కూటమి లేఖ రాసింది. ఈ లేఖకు మొత్తం ఒక స్వతంత్ర ఎంపీతో పాటు 23 రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఎక్స్? వేదిగా వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలు సంఘీభావం, ఐక్యత, ప్రతిఘటన అనే నినాదంతో దృఢంగా ఉన్నాయని పేర్కొన్నారు.

# బార్డర్‌లో చైనా నిర్మాణాలు

### డ్రాగన్ దూకుడుతో ఆందోళనలో సరిహద్దు గ్రామాలు

**టి మీడియా, జూన్ 30, ఢిల్లీ బ్యూరో :**

భారత్-చైనా సరిహద్దులోని అరుణాచల్‌ప్రదేశ్‌లో ఉన్న మారుమూల తక్సింగ్-మాజా ప్రాంతం మరోసారి వార్తల్లో నిలిచింది. తక్సింగ్ కేంద్రంగా పనిచేస్తున్న 'నాహ్ వెల్ఫేర్ సొసైటీ' అనే సామాజిక సంస్థ సరిహద్దు ప్రాంతంలో చైనా కార్యకలాపాలపై విచారణ జరపాలని కోరుతూ దాపోరిజో డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పించడమే అందుకు ప్రధాన కారణం. భారత భూభాగంగా పరిగణించే ప్రాంతాల్లో చైనాకు చెందిన 'పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ' వివిధ నిర్మాణ పనులు చేపడుతోందని ఆ సంస్థ వినతిపత్రంలో పేర్కొంది. సరిహద్దు ప్రాంతాలను పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని, అరుణాచల్ సర్కార్‌ను సైతం విజ్ఞప్తి చేసింది. మరోవైపు, తమ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సరిహద్దు గ్రామాల ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

**'నాహ్ వెల్ఫేర్ సొసైటీ' వినతి పత్రం ప్రకారం**

తమ ప్రాంతంలో గత దశాబ్ద కాలంగా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నిర్మాణ కార్యకలాపాలు చేపడుతోందని నాహ్ వెల్ఫేర్ సొసైటీ వినతిపత్రంలో తెలిపింది. ఈ కార్యకలాపాలు వల్ల స్థానిక గిరిజనుల సంప్రదాయ పచ్చిక బయళ్లు, వేట స్థలాలు, పూర్వీకుల భూములపై ??ప్రభావం పడిందని పేర్కొంది. ఓయింగ్ (అసాఫిలా ప్రాంతం), పానియార్ (సుజార్తా), మార్పాన్ (మార్నాఫే), పట్రాంగ్ సరస్సు, టిండింగ్‌టాంగ్ ప్రాంతాల్లో చైనా సైనిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తోందని ఆరోపించింది. ఈ క్రమంలో సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రయోజనాలను, వారి సంప్రదాయ భూములను రక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కేంద్రం, అరుణాచల్‌ప్రదేశ్ ప్రభుత్వానికి తాము సమర్పించిన వినతిపత్రాన్ని పంపాలని సుబన్‌సిరి జిల్లా యంత్రాంగాన్ని కోరింది. అలాగే సరిహద్దు గ్రామాల్లో రోడ్లు, టెలికాం, ఆరోగ్య సేవలు, ఇతర ప్రాథమిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేసింది.

**మౌలిక సదుపాయాల కోసం డిమాండ్**

మరోవైపు, సరిహద్దు గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు ఇటీవల తమ దైనందిన సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన సరిహద్దు ప్రాంతాల్లో ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కొరత ఉందని ఆవేదన తెలిపారు. అనేక ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ లేదన్నారు. రోడ్డు సౌకర్యం పరిమితంగా ఉందని, ఆరోగ్య సంరక్షణ, కమ్యూనికేషన్లు, ఇతర ప్రాథమిక ప్రజా సేవలను పొందడం కూడా చాలా కష్టంగా ఉందని అన్నారు.

**స్థానికుల ప్రకారం**

1962 నాటి భారత్-చైనా యుద్ధ సమయంలో డ్రాగన్ సైన్యం తూర్పు ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఉపయోగించిన మార్గాల్లో మాజా ప్రాంతం ఒకటని బిడక్ గ్రామస్థులు తెలిపారు. 1972లో భారత సైన్యం ఇక్కడ శాశ్వత మోహరింపును ప్రారంభించిందన్నారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం కీలకమైన సరిహద్దు భద్రతా ప్రాంతంగా మారిందని పేర్కొన్నారు. మాజా ప్రాంతం సమీపంలో చైనా సైనికులు అప్పుడప్పుడు కనిపించేవారని, భారత సైనిక శిబిరం సమీపంలోని పౌరులను ఆ ప్రాంతం విడిచి వెళ్లాలంటూ తమను బెదిరించారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు అప్పుడప్పుడు జరుగుతూనే ఉన్నాయని చెప్పారు. సరిచు, తక్సింగ్ లోయలు సమాంతరంగా విస్తరించి ఉన్నాయని, వాటి మధ్య దూరం సుమారు 30 కిలోమీటర్లు ఉంటుందని అన్నారు. మాజాను తక్సింగ్‌తో కలిపే రహదారిని నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల కారణంగా అటువంటి అనుసంధానాన్ని అమలు చేయడం కష్టమని వివరించారు.

**'ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీకి ఇక్కడ అనుమతి లేదు'**



"భద్రతా కారణాల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల్లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై కఠినమైన నిబంధనలు ఉండటంతో అనేక ఘటనలకు సంబంధించిన ప్రత్యక్ష సాక్ష్యాలను సేకరించడం కష్టంగా ఉంది. కొన్ని అభివృద్ధి చెందిన సరిహద్దు ప్రాంతాల్లో భారత సైనికుల మోహరింపు చాలా తక్కువగా ఉంది. గత ఒకటి- రెండు సంవత్సరాల్లో సైనికుల మోహరింపు కొద్దిగా పెరిగినప్పటికీ కఠినమైన భౌగోళిక పరిస్థితులు, పరిమిత కమ్యూనికేషన్ల కారణంగా వస్తువుల రవాణా ఒక సవాలుగా మిగిలిపోయింది." అని బిడక్ గ్రామస్థులు తెలిపారు.

**ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాను**

బీజేపీ ఎమ్మెల్యే నకాప్ నాలోమరోవైపు, ఇదే విషయంపై ఈటీవీ భారత్ ఫోన్ ద్వారా అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఎగువ సుబన్‌సిరి జిల్లాకు చెందిన 22 నాచో అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే నకాప్ నాలోను సంప్రదించింది. తనకు పీఎల్ఏ దురాక్రమణ గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందుతోందని నకాప్ నాలో తెలిపారు. అయితే దానిని తాను అధికారికంగా ధ్రువీకరించలేనని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు స్పష్టం చేశారు.

**బార్డర్ గ్రామాల కోసం కేంద్ర ప్రభుత్వ పథకం**

సరిహద్దు గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ 10న కిబిథులో 'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్' ను ప్రారంభించింది. కేంద్ర బడ్జెట్- 2022లో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. రోడ్లు, కమ్యూనికేషన్లు, జీవనోపాధి, పర్యాటకం, నైపుణ్యాభివృద్ధి, ప్రాథమిక సేవలను మెరుగుపరచడం ద్వారా దేశ సరిహద్దు వెంబడి ఉన్న మారుమూల గ్రామాల్లో ప్రజలు అభివృద్ధి చెందేలా చేయడమే ఈ పథకం లక్ష్యం. అరుణాచల్ ప్రదేశ్‌లోని 11 జిల్లాల్లోని 455 సరిహద్దు గ్రామాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయి.